COMMUNIST PARTY OF INDIA (MARXIST)
ANDHRA PRADESH COMMITTEE
H.No. 27-30-9, CPI(M) State Committee Office
AKulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: apcpim@gmail.com

విజయవాడ,
తేది : 08 జూలై, 2023.

**శ్రీయుత వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,
అమరావతి.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. – **జె.జయరాం,** ఆఫీసు కార్యదర్శి

**విషయం : గంగవరం పోర్టు కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ...**

**అర్యా!**

గంగవరం పోర్టు నిర్వాసిత ఉద్యోగుల పట్ల పోర్టు యాజమాన్యం తీవ్ర వివక్షతోను, కక్షసాధింపు ధోరణితోను వ్యవహరిస్తున్నది. జూలై 7న నేను కార్మికులను కలిసి సమస్యలు స్వయంగా విని తెలుసుకున్న మీదట మీకు ఈ ఉత్తరం వ్రాస్తున్నాను. కనీస వేతన చట్టం ప్రకారం కార్మికులకు వేతనాలు చెల్లించడం లేదు. షాప్ & ఎస్టాబ్లిష్‌మెంట్ (జిపిఎస్) క్రింద కార్మికులను చేర్చుకొని వారికి వేతనాలలోను, బెనిఫిట్స్‌లోను అన్యాయం చేస్తున్నారు. 14 సంవత్సరాలకు పైబడి చేస్తున్న కార్మికులకు కూడా బేసిక్ ఇంకా రు.3,700/– మాత్రమే ఇస్తున్నారు. యూనియన్ పెట్టుకున్నారన్న కారణంతో పోర్టు మేనేజిమెంట్ కార్మికులపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నది. నిర్వాసిత కార్మికులను విధులకు రాకుండా అడ్డుకోవడం, వారిలో కొంతమందిని సస్పెండ్ చేసి విధులకు హాజరు కావాలంటే వారు పెట్టిన ఆంక్షలకు ఒప్పుకుని సంతకాలు చేయాలని బెదిరింపులకు పాల్పడుతున్నారు. పోర్టు లాభాలలో నడుస్తున్నా కార్మికులకు చాలీచాలని జీతాలతో సరిపెడుతున్నారు. గత 5 సంవత్సరాలుగా కేవలం రు.800/– మాత్రమే వేతన పెంపుదల జరిగిందంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థమవుతుంది. తమకు జరుగుతున్న అన్యాయంపై కార్మికులు నిరసనలు చేసిన మీదట జిల్లా కలెక్టరు సమక్షంలో మేనేజిమెంట్ కొన్ని షరతులకు అంగీకరించారు. వాటిని కూడా అమలు చేయకుండా కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. మేనేజిమెంట్ వైఖరిని భరించలేక తమ న్యాయమైన కోర్కెల కోసం పోర్టు కార్మికులు నిరసన దీక్షలు చేస్తున్నారు. వైసిపి ఎమ్మెల్యేతో సహా అన్ని పార్టీలు, సంఘాలు వీరికి మద్దతునిస్తున్నాయి.

మీరు జోక్యం చేసుకొని పోర్టుకోసం సర్వస్వం త్యాగం చేసిన నిర్వాసిత కార్మికులకు న్యాయం చేయాలని కోరుతున్నాను. కార్మికులను జిపిఎల్ (గంగవరం పోర్టు లిమిటెడ్), జిపిఎస్ కేటగిరీలుగా కాకుండా మొత్తాన్ని ఐడి యాక్టు క్రిందకు తీసుకురావాలి. కనీస వేతన చట్టం అమలయ్యేలా చర్యలు తీసుకోవాలి. అక్రమంగా సస్పెండ్ చేసిన కార్మికులను తిరిగి విధులలోకి తీసుకోవాలి. కార్మికులపై కక్షసాధింపు చర్యలకు పాల్పడకుండా వారికి కార్మిక చట్టాలు అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని, యూనియన్‌ను కొనసాగించేందుకు తగిన పరిస్థితులు కల్పించాలని కోరుతున్నాను.

అభివందనములతో...

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి